# దొంగలు

*దేవుని పరిశుద్ధ నామమునకు మహిమ కలుగును గాక!*

*ఒకానొక కాలంలో పేదలు దొంగలు. వాళ్ళు దొరికితే దెబ్బలు, అవమానాలు, జైళ్ళు. ఇప్పుడు దొంగలంతా బాగా చదువుకున వాళ్ళే. సిగ్గు మానం లేకుండా దొంగతనాలు (Hi – Tech) చేస్తున్నా రు. దొర్కినా దర్జాగా దొరలుగా బయటకు వచ్చి తిరుగుతున్నా రు.*

*వాక్యంలోని దొంగల రకాలు:*

1. డబ్బు దొంగలు: (ఇస్కరియోతు యూదా)

   యోహాను 12:4 - 6 ఆయన శిష్యులలో ఒకడు అనగా ఆయనను అప్పగింపనైయున్న ఇస్కరియోతు యూదా యీ అత్తరెందుకు మూడు వందల దేనార ములకు అమ్మి బీదలకు ఇయ్యలేదనెను. వాడీలాగు చెప్పినది బీదలమీద శ్రద్ధ కలిగి కాదు గాని వాడు దొంగయై యుండి, తన దగ్గర డబ్బు సంచి యుండినందున అందులో వేయబడినది దొంగిలించుచు వచ్చెను గనుక ఆలాగు చెప్పెను.

   లూకా 22: 4,5 గనుక వాడు వెళ్లి, ఆయనను వారికేలాగు అప్పగింపవచ్చునో దానిని గూర్చి ప్రధాన యాజకులతోను అధిపతులతోను మాటలాడెను. అందుకు వారు సంతోషించి వానికి ద్రవ్యమియ్య సమ్మతించిరి.

2. వస్తువు దొంగలు (ఆకాను):

   యెహోషువా 7:10,11 యెహోవా యెహోషువతో ఇట్లనెను లెమ్ము, నీ వేల యిక్కడ ముఖము నేల మోపికొందువు? ఇశ్రాయేలీయులు పాపము చేసియున్నారు . నేను వారితో చేసిన నిబంధనను వారు మీరియున్నారు శపితమైన దాని కొంత తీసికొని, దొంగిలి బొంకి తమ సామానులో దాని ఉంచుకొని యున్నారు.

3. మహిమ దొంగలు (రాజైన హేరోదు):

   అ. కా. 12:21-23 నియమింపబడిన దినమందు హేరోదు రాజవస్త్రములు ధరించుకొని న్యాయపీఠము మీద కూర్చుండి వారి యెదుట ఉపన్యాసము చేయగా జనులు ఇది దైవస్వరమే కాని మానవస్వరము కాదని కేకలు వేసిరి. అతడు దేవుని మహిమపరచనందున వెంటనే ప్రభువు దూత అతని మొత్తెను గనుక పురుగులు పడి ప్రాణము విడిచెను. దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించుచుండెను.




4. **దశమ భాగము దొంగలు (అనేకులు):**

మలాకీ 3:8,9 మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? అయితే మీరు నా యొద్ద దొంగిలితిరి; దేని విషయములో మేము నీయొద్ద దొంగిలితిమని మీరందురు పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి ఈ జనులందరును నాయొద్ద దొంగిలుచునే యున్నారు, మీరు శాపగ్రస్తులై యున్నారు.

5. **స్తుతి దొంగలు (లెక్కలేనంతమంది):**

i. యిర్మీయా 13:11 నాకు కీర్తి స్తోత్ర మహిమలు కలుగుటకై వారు నాకు జనముగా ఉండునట్లు నేను ఇశ్రాయేలు వంశస్థులనందరిని యూదా వంశస్థులనందరిని, నడికట్టు నరుని నడుముకు అంటియున్న రీతిగా నన్ను అంటియుండజేసితిని గాని వారు నా మాటలు వినకపోయియున్నారని యెహోవా సెలవిచ్చుచున్నాడు.

ii. కీర్తన 115:17,18 మృతులును మౌనస్థితిలోనికి దిగిపోవువారును యెహోవాను స్తుతింపరు. మేమైతే ఇది మొదలుకొని నిత్యము యెహోవాను స్తుతించెదము యెహోవాను స్తుతించుడి

6. **మనుష్యుల దొంగలు ( కొందరు):**

యెహెజ్కేలు 13:22 మరియు నేను యెహోవానని మీరు తెలిసికొనునట్లు మీరు వేసిన ముసుకులను నేను చింపి మీ చేతిలో నుండి నా జనులను విడిపించెదను, వేటాడుటకు వారికను మీ వశమున ఉండరు.

7. **దేవుని సమయం దొంగలు (అనేకులు):**

ప్రసంగి 3:1 ప్రతి దానికి సమయము కలదు. ఆకాశము క్రింద ప్రతి ప్రయత్నమునకు సమయము కలదు .

ప్రకటన 12:12 అందుచేత పరలోకమా, పరలోక నివాసులారా, ఉత్సహించుడి; భూమీ, సముద్రమా, మీకు శ్రమ; అపవాది తనకు సమయము కొంచెమే అని తెలిసికొని బహు క్రోధము గలవాడై మీ యొద్దకు దిగి

8. **ఘనత దొంగలు (అనేకులు):**

మలాకి 1: 6-8 కుమారుడు తన తండ్రిని ఘనపరచును గదా, దాసుడు తన యజమానుని ఘనపరచును గదా; నా నామమును నిర్లక్ష్యపెట్టు యాజకులారా, నేను తండ్రినైతే నాకు రావలసిన ఘనత ఏమాయెను? నేను యజమానుడనైతే నాకు భయపడువాడెక్కడ ఉన్నాడు? అని సైన్యములకధిపతియగు యెహోవా మిమ్ము నడుగగా ఏమి చేసి నీ నామమును నిర్లక్ష్యపెట్టితిమని మీరందురు. నా బలిపీఠముమీద అపవిత్రమైన భోజనమును మీరు అర్పించుచు, ఏమి చేసి నిన్ను అపవిత్ర పరచితిమని మీరందురు యెహోవా భోజనపు బల్లను నీచ పరచినందు చేతనే గదా గ్రుడ్డి దానిని తీసికొని బలిగా అర్పించిన యెడల అది దోషము కాదా? కుంటి దానినైనను రోగము గల దానినైనను అర్పించిన యెడల అది దోషము కాదా? అట్టి వాటిని నీ యధికారికి నీవిచ్చిన యెడల అతడు నీకు దయచూపునా? నిన్ను అంగీకరించునా? అని సైన్యములకు అధిపతియగు యెహోవా అడుగుచున్నాడు.

1 సమూయేలు 2:29 నా నివాస స్థలమునకు నేను నిర్ణయించిన బలి నైవేద్యములను మీరేల

తృణీకరించుచున్నారు? మిమ్మును క్రొవ్వబెట్టుకొనుటకై నా జనులగు ఇశ్రాయేలీయులు చేయు నైవేద్యములలో శ్రేష్ఠభాగములను పట్టుకొనుచు, నాకంటె నీ కుమారులను నీవు గొప్ప చేయుచున్నావు.

**1 సమూయేలు 2:30** నీ యింటి వారును నీ పితరుని యింటివారును నా సన్నిధిని యాజకత్వము జరిగించుదురని యెహోవా ఆజ్ఞ యిచ్చియున్నను ఇప్పుడు అది నా మనస్సునకు కేవలము ప్రతికూలమాయెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు. కావున యెహోవా వాక్కు ఏదనగా నన్ను ఘనపరచువారిని నేను ఘనపరచుదును. నన్ను తృణీకరించువారు తృణీకారమొందుదురు

9. **సేవా దొంగలు:**

మలాకీ 3:13-15 యెహోవా సెలవిచ్చునదేమనగా నన్నుగూర్చి మీరు బహు గర్వపు మాటలు పలికి నిన్నుగూర్చి యేమి చెప్పితిమని మీరడుగుదురు. దేవుని సేవ చేయుట నిష్ఫలమనియు, ఆయన ఆజ్ఞలను గైకొని సైన్యములకు అధిపతియగు యెహోవా సన్నిధిని మనము దుఃఖాక్రాంతులుగా తిరుగుట వలన ప్రయోజనమేమనియు, గర్విష్ఠులు ధన్యులగుదురనియు యెహోవాను శోధించు దుర్మార్గులు వర్ధిల్లుదు రనియు, వారు సంరక్షణ పొందుదురనియు మీరు చెప్పుకొనుచున్నారు.

10. **మ్రొక్కుబళ్ల దొంగలు:**

కీర్తన 116:14 **యెహోవాకు నా మ్రొక్కుబళ్లు చెల్లించెదను ఆయన ప్రజలందరి యెదుటనే చెల్లించెదను.**

i. **మలాకీ 1:14** నేను ఘనమైన మహారాజునై యున్నాను; అన్యజనులలో నా నామము భయంకరమైనదిగా ఎంచబడు చున్నదని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. కాబట్టి తన మందలో మగది యుండగా యెహోవాకు మ్రొక్కుబడిచేసి చెడిపోయిన దానిని అర్పించు వంచకుడు శాపగ్రస్తుడు.

ii. **1 సమూయేలు 1:11** సైన్యములకధిపతివగు యెహోవా, నీ సేవకురాలనైన నాకు కలిగియున్న శ్రమను చూచి, నీ సేవకురాలనైన నన్ను మరువక జ్ఞాపకము చేసికొని, నీ సేవకురాలనైన నాకు మగ పిల్లను దయచేసిన యెడల, వాని తలమీదికి క్షౌరపుకత్తి యెన్నటికి రానియ్యక, వాడు బ్రదుకు దినములన్నిటను నేను వానిని యెహోవావగు నీకు అప్పగింతునని మ్రొక్కుబడి చేసికొనెను యెహోవా సన్నిధిని ప్రార్థన చేయుచుండగా ఆమె ఏలీ ఆమె నోరు కనిపెట్టుచుండెను.

బిడ్డలను దేవునికిస్తామని మ్రొక్కుబడి చేసి చెల్లించని దొంగలు. ఈ విషయంలో హన్నా మనకు మాదిరి. మాట తప్పకుండ బిడ్డ పాలు విడువగానే దేవుని సన్నిధిలో అప్పజెప్పింది . మనం ఏ దొంగల కోవలోకి వస్తామో పరీక్షించుకుని సరిచేసుకుందాం. వాక్యమనే అద్దంలో, దేవుని ఇంటిలో, పరిశుద్ధాత్మ దేవుని సహాయంతో దొంగలు కాక నమ్మకమైన వారిగా దేవుని సన్నిధికి చేరుదాం.




ప్రభువుకు ఇరువైపులా సిలువ వేయబడింది దొంగలే. మీరు నేను. మిగతా అన్నీ పాపాల వారు తప్పించుకుని ఈ పాపం వారే ఎందుకు తగులుకున్నారంటే లోకంలో మనమైతే ఏం  పాపం చేయటం లేదు కాని మనం చేసే పాపం స్తుతి చేయకపోవటం. ప్రార్థించకపోవటం. ప్రార్థించే వాళ్ళను ఎగతాళి చేయటం. దేవుని మహిమను దొంగిలించడం. దేవుని కివ్వాల్సిన సమయాన్ని దొంగిలించటం. సేవ చేయకుండా కథలు కొట్టే పని దొంగలు.

ఒప్పుకుంటే, పశ్చాత్తాప పడితే, క్షమాపణ పొంది పరదైసుకు వెళ్తాం. లేదంటే నరకానికే. పరదైసుకు వెళ్లే Station మందిరం. మేఘం కూడా మందిరం దగ్గరికే వస్తుంది. రండి! సిద్ధపడుదాం. ఆలాగున చేయడానికి పరిశుద్ధాత్మ దేవుడు మనకు సహాయము దయచేయును గాక! ఆమేన్...! ఆమేన్...! ఆమేన్...!